# విధిలిఖితం

రచన:
శ్రీమతి పసల సీతారత్నమాంబ

ప్రపంచంలోని శోకమంతా మూర్తీభవించినట్లు కూర్చుంది రమ. బాబు పోయాడని నమ్మలేకపోతుంది. ఒక్కొక్కసారి వాస్తవాన్ని కూడ నమ్మ బుద్ధికాదు కాని అది కళ్ళతో చూసింది కాబట్టి నమ్మక చేసేదేముంది. లేమ్మ రమా, మిగతా పిల్లల్ని చూసైనా గుండె రాయి చేసుకోమ్మా తల నిమురుతూ అంది రమ తల్లి. అమ్మా... తల్లి ఒళ్లో వాలి మరోసారి బావురుమంది. ఆనాడు ఎంత మంది చెప్పినా విన్నావు కావు, పెద్దవాళ్ళెందుకు చెప్తున్నారు అని జ్ఞానం లేకపోయింది. ఆఖరికి వాడి మాట కూడ కాదని నీ పంతం నెగ్గించుకున్నావు. సాధింపు మొదలెట్టింది రమ అత్తగారు. అత్తగారి వంక జాలిగా చూసింది రమ.

అప్పుడే లోపలికి వస్తున్న మధు తలవంచుకుని తన గదిలోకి వెళ్ళి తలుపు మూశాడు, గది వైపే చూస్తుండి పోయింది రమ. బాబుపోయిన దగ్గర్నుండి మాట్లాడటం మానేశాడు ఎప్పుడూ గదిలోనె ఏదో ఆలోచిస్తుంటాడు. అందర్నీ కాదని తను సాధించిం దేమిటి?

* * * *

రమా డెలివరీ బాగా జరిగిందా అప్యాయంగ రమ ముఖంలోకి చూస్తూ అన్నాడు మధు. రమ చిన్నగా నవ్వింది. బాబు, పాప కాన్వెంటు కెళ్తున్నారా? పాప బాగానె వెళుతుంది, కాని బాబే పేచీకోరు. అమ్మ నేడి పిస్తుంటాడు. నేను నీ దగ్గరకొస్తున్నట్టు తెలిస్తే పేచీ పెట్టేవాడు. రోజు గొడువ అమ్మ ఎప్పుడొస్తుందని. మరి ఎప్పుడు ప్రయాణం?

ఇప్పుడప్పుడే రాను నవ్వుతూ అంది రమ.

మరి నన్ను రమ్మన్నదెందుకు పాపాయిని చూడటాని కా లేక నీకే నన్ను చూడాలనిపించిందా? తమాషాగా అంటు నవ్వాడు, మధు పాపాయి బుగ్గలు మృధువుగా సవరిస్తూ.

ఏమండీ అంది రమగోముగా.

ఏమిటండీ అన్నాడు మధు చిన్నగా.

మన కెంతమంది పిల్లలు?

మూడో కాన్పు పురిటికోసం పుట్టింటికి వచ్చి పిల్ల లెంతమందని నన్ను అడుగుతున్నా వేమిటి?

మనంకూడ ఇక కుటుంబ నియంత్రణ అమలులో పెడ దామండీ.

రమా ఇప్పుడు మనకొచ్చిన లోటేమి? పాప లిద్దరు బాబు ఒకడేగ, అయిన రంగురంగుల సీతాకోక చిలుకల్లా పిల్లలు కళకళలాడుతూ ఇంట్లో ఉంటే ఎంత అందంగ వుంటుంది.

రమకు ఉక్రోష మొచ్చింది. ఔను మీకువచ్చే మూ డొందల రూపాయలు జీతంతో ముగ్గురిని పెంచటమే అసాధ్యం. పిల్లలు ఎక్కువయ్యే కొద్దీ వాళ్ళకు తిండీ, బట్టా, చదువులు పెళ్ళిళ్ళు మీరేం చేయగలుగుతారు. ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో కుటుంబమయి న పరిమితం చేసుకుంటే గాని రోజులు గడవవు. అందుకే మన ప్రభుత్వం కోట్లకొలది డబ్బు ఖర్చుచేసి జనాభాని తగ్గింప చూస్తుంది. అన్నీ తెలిసిన వాళ్ళం మనమే ముందుకు రాకపోతే ఏమి తెలియనివాళ్ళు మాటేమిటి ఆవేశంగ అంది రమ.

ఏవిటీ ఏంచేస్తుందీ ప్రభుత్వం? కుటుంబాల్ని పరిమితం చెయ్యటంకోసం కోట్లకొలది డబ్బు ఖర్చుచేస్తుందా? దేశంలో ఉన్న జనాభాకి తిండి బట్ట సమకూర్చలేని ఈ ప్రభుత్వం దేశంలోని జనాభాని తగ్గించేస్తుందా? బ్రిటిషు వాళ్ళ పాలనలో కుటుంబ నియంత్రణేవుంటే మన మహాత్ములెవరూ మన కళ్ళకు కనిపించేవారుకాదు. సంవ త్సరానికో మార్పు తీసుకొచ్చి ప్రజను ఎక్కడకు తీసు కెళ్తుందీ ప్రభుత్వం? వ్యక్తిగత సుఖాల్ని దోచుకునే హక్కు ఎవరిచ్చారీ ప్రభుత్వానికి? రమా, ఇప్పట్లో మనకు ఆపరేషన్ వద్దు.

రమకు ఏం మాట్లాడాలో తెలియలేదు. కష్టమైనా నిష్టుర మైనా ఎవరి పిల్లలను వాళ్లు పోషించుకుంటుంటె మధ్యలో ఈ ప్రభుత్వానికెందుకు అని తెలియని అమాయకులు మాట్లాడినట్లు మాట్లాడుతున్న మధుని చూసి నవ్వాలో ఏడవాలో తెలియలేదు. నా ఆరోగ్యంకూడ అంతగా బాగుండలేదు, ఇంకొక అస్త్రం ప్రయోగించింది. బెజ వాడ వచ్చిన తరువాత పళ్ళ టానిక్‌లు వాడదాం. అంతటితో ఆ సంభాషణ ముగిసింది.

రమకు, మధు ఒప్పుకుంటాడన్న ఆశ కనిపించలేదు. తనుకున్నదేదీ సాధించలేక పోయానని వాపోయింది. ప్రక్కింటి సరళ దంపతులు ఇద్దరు పిల్లలతో ఎప్పుడూ సినిమాలకు షికార్లకు తిరుగుతుంటారు. తను బయటకు వెళ్ళే అవకాశమే వుండటంలేదు. పైగా పాపాయికి ఎప్పుడూ వాంతులు, విరేచనాలు ఏదో ఒకటి ఉంటూనే ఉంటూన్నాయి. రమకు చికాకుగ ఉంది. చీటికి మాటికీ పిల్లలమీద, అత్తగారిమీద, చివరకు మధుమీద కూడ విసుక్కోసాగింది. మధు ఎంత సర్దుకుని రమకు దగ్గరవ్వా లని చూసినా నన్ను ముట్టుకోకు నా మాలకాకి అన్నట్లు

దూరంగా వుండసాగింది. శారీరకంగా, మానసికంగా దంపతులు దూరమయ్యారు. చిలుకా, గోరువంకల్లావుండే కొడుకూ, కోడలు ఎడముఖం, పెడముఖంగా వుండటం రమ అత్తగారికి చాలా బాధగావుంది. అమ్మ నాన్నతో ఎప్పుడూ షికారు తిరిగే పిల్లలకు ఏమీ తోచటంలేదు.

ఆలోచిస్తూ కూర్చున్న రమ బాబు కుదుపుతో ఈ లోకంలోకి వచ్చింది. అమ్మా మా స్కూల్లో రాణి, బేబీ వాళ్ళు సినిమాకెళ్తున్నారమ్మా మనంకూడ వెళ్దామె అన్నాడు బాబు.

ఊఁ మన ముఖాలకు సినిమాయే తక్కువ అంది విదిలిస్తూ. ఛీ నువ్వు మంచికాదు, నాన్నగారే మంచి అన్నాడు బాబు.

రమకు ఒళ్ళు మండి బాబు వీపుమీద రెండు అంటించింది.

లోపలికి వస్తున్న మధు రమా అని గద్దిస్తూ బాబు నెత్తుకున్నాడు. తండ్రిమెడ కౌగిలించుకుని గట్టిగా ఏడ్వసాగాడు బాబు. రమా నీ అసహనం రాను రాను మితిమీరుతుంది. పసి పిల్లలమీదా నీ కోపం. ఇంకెప్పుడూ పిల్లల్ని కొట్టినట్లు తెలియకూడదు, బాబువీపు నిమురుతూ లోపలికి వెళ్ళాడు.

పెరట్లో ఉన్న తల్లిని పిలిచి అమ్మా బాబుకి నీళ్ళుపోయి బజారు తీసికెళ్తాను అన్నాడు. అప్పటిదాక అన్నయ్యేడుస్తుంటె చూస్తూ వూరుకున్న పాప నాన్నగారు నేను రావద్దా అంది మధు కాళ్ళు చుట్టేసుకొని. నాన్నమ్మ చేత నీళ్ళుపోయించుకో నిన్నూ తీసుకెళతాను పాప పెరట్లోకి వెళ్ళిపోయింది.

పిల్లల స్నానాలయ్యేసరికి తను స్నానంచేసి కాఫీ తీసుకురమ్మన్నాడు. రమ కూర్చున్న చోటే వుండిపోయింది. పిల్లలిద్దరికి బట్టవేసి పౌడరు వేశాడు. పిల్లలిద్దర్నీ చెరి ఒక చేయి పట్టుకుని తీసుకెళ్ళాడు. రమ అలాగే చూస్తుండిపోయింది.

ఇంకొకప్పుడు మధు పిల్లల్నిలా తీసికెళ్తుంటె సంతోషంగా వాకిలివరకు వెళ్ళి చూస్తుండేది. పిల్లలుకూడ వీధి మలుపు తిరిగేవరకు టా-టా- చెప్తుండేవారు. ఇప్పుడు తనెవ్వరికీ అక్కర్లేదు. అర్థంకాని పట్టుదలతో తనే వీరందరినీ దూరంచేసుకుంటుందా ?

పిల్లల్ని తీసుకుని గాంధీ హిల్ వైపు నడిచాడు మధు. పిల్లలు ఆడుకుంటున్నారు. మధు రమను గురించి ఆలోచిస్తున్నాడు. ఎప్పుడు తను నవ్వుతూ, ఎదుటివారిని నవ్వించే రమ ఎందుకిలా అయిపోయింది. ఆఫీసు నుండి రావటం కొంచెం ఆలస్యమయితే మూతి ముడిచే రమ ఇప్పుడు తన వునికినే గమనించటంలేదు. రమలో మార్పు రాదా? తనే రమను దూరం చేసుకుంటున్నాడా? కుటుంబ నియంత్రణకోసం తామిద్దరు ఇంత దూరమౌతున్నారు. ఇలాగేవుంటే ఆపరేషన్ అవసరం లేదుకదా. మధుకి తన ఆలోచనకు తనకే నవ్వు వచ్చింది.

ఏమిటోయ్ అంతలా నవ్వుకుంటున్నావ్ భుజంపై చేయివేస్తూ అడిగాడు స్నేహితుడు రఘు.

ఆ... ..ఏడవలేని నవ్వు.

నీకేమిటి మధూ ఏడవాలని. మూడొందల రూపాయల జీతం, ముత్యాల్లాంటి ముగ్గురు పిల్లలు. ఆదర్శభావాలుకల అర్ధాంగి. ఆరో ప్రాణంగా చూసుకునే అమ్మ నీకేం ఖర్మ ఏడవాలని.

నిజంగా ఖర్మేరా రఘు నిండు పున్నమి అయినా పండు వెన్నెల పొందలేని రాత్రు లుంటాయి...దీర్ఘంగా నిట్టూర్చాడు మధు. నీ బాధ నాతో చెప్పకూడని పరాయివాడినా మధూ?

ఛా-ఛా-అదేంకాదు. నీకంటె ఆత్మీయులు నాకెవరున్నారు? జరిగిన విషయాలన్నీ గుచ్చినట్టు చెప్పాడు మధు.

అంతా విని ఫకాల్న నవ్వాడు రఘు. అన్నీ తెలిసినవాడివి ఇంత చిన్న విషయం నీ బుఱ్ఱకెందుకు తట్టలేదో ఆశ్చర్యంగా వుంది. సంసారం స్వర్గమయం చేసుకోవటానికి ప్రతి వ్యక్తి ఆలోచించినట్లే నీ మిసెస్ ఆలోచించింది. నేను పాపాయి పుట్టకముందే చెప్పలేదా ఆ ఇద్దరు చాలు ఆపరేషన్ చేయించమని.

నా సంగతి నీకు తెలియందేముంది రఘూ చిన్నగా అన్నాడు మధు.

తెలుసు కాని, నీ వనుకున్నట్లేమీ జరుగదు మధూ. నేను ఒకణ్ణే కొడుకుననీ నాకైనా ఇద్దరో ముగ్గురో కొడుకులుంటే బాగుండునని అనుకున్నావు. చూడు ముందు బాబు తర్వాత పాప పుట్టేరు బాగానె వుంది. మళ్ళీ బాబు పుటతాడేమొ ననుకున్నావు. కాని నీ వూహాలను తల్లక్రిందులు చేస్తూ పాపాయి పుట్టింది మళ్ళీ. మళ్ళీ ఆడ పిల్లలు పుడితే ఇటు నీ కోర్కె తీరదు. మీ ఇద్దరి మధ్య మనస్పర్థలు తప్పవు. అటు ఆర్థిక ఇబ్బందులు తప్పవు ఇప్పటికైన మించిపోయిందేముంది. వెంటనే రమకు ఆపరేషన్ చేయించి సంసారం స్వర్గమయం చేసుకో చిన్న ఉపన్యాసమిచ్చాడు! రఘు మధునుండి విడిపోతూ.

ఆలోచిస్తూ కూర్చున్న మధుని పిల్లలు భోంచేసి పడుకున్నారు. నువ్వుకూడ రా బాబు. రమ భోంచేసిందా

అమ్మా లేదు. ఎన్నిసార్లు పిలిచిన పలుకదు. నేనుమాత్రం ఏంచెయ్యను ఇంకేదో చెప్పబోతున్న తల్లిని ఉండమ్మా ఇప్పుడే వస్తాను అంటు రమ పడుకున్న గదిలోకివెళ్లాడు. రమ నిద్రపోతోంది. జుట్టురేగి మాసిన చీర కట్టుకుని వైరాగిగా పడుకుంది. మధు మనస్సంతా రమ పట్ల జాలితో నిండి పోయింది. రమ లే భోంచేద్దువు గాని మృదువుగా తట్టిలేపాడు. నాకాకలిలేదు మీరు భోంచేయండి. అందుకే చెబితే వినవు. నీవు వద్దంటె నేను మానేస్తాను. రా అంటూ చెయ్యిపట్టుకుని తీసుకొచ్చాడు. కొడుకు, కోడల్ని అలా తీసుకొస్తుంటె ముచ్చటగ చూసింది మధు తల్లి. ఆ రాత్రి ఇదరు సంతోషంగ గడిపారు. ఆపరేషన్ సంగతి రమతో చెప్పాడు. రమ ఆనందానికి అవధులులేదు. కొడుకుద్వారా సంగతంతా విని, నిర్విణ్ణురాలయింది మధు తల్లి. మీ ఇష్టంనాయనా నేను చెప్పేటంతదాననుకాను. అలా అనకమ్మా పరిస్థితులతో రాజీ పడాలిగదా అను నయంగ అన్నాడు మధు. ఈ సారి కానుపులో చేయించుకో వచ్చులే బాబు, మరలా బాబేమౌనని నీ ఆశ పాపయితే? ఎవరైతేమాత్రం ఏంచేస్తాం భగవంతుడెవరినిస్తే వాళ్ళని. అలా కుదరదులేమ్మా అంటూ బయటకు వెళ్ళాడు.

వెళ్ళొస్తా నత్తయ్యా అంది రమ, ముఖం ప్రక్కకు తిప్పుకున్న అత్తగారిని చూసి. మధుకికూడ ఎంత సరిపెట్టుకుందామన్నా ఇంకో బాబయితే బాగుంటుందనిపిస్తోంది. మౌనం వహించాడు.

అత్తగారి వంక, మధు వంక మార్చి, మార్చిచూసింది. రమ హృదయం బరువుగా మూల్గింది. వీళ్ళందరిని కాదని తనేం బావుకుంటుంది. తనలో తననుకుంది. నిర్విఘ్నంగ ఆపరేషన్ జరిగిపోయింది.

కాని ఆపరేషన్ అయిన నెలకే విషజ్వరం బాబుని పొట్టపెట్టుకుంటుందనుకుంటె ఆపరేషన్ చేయించుకునే దాన్ని కాదేమో. కరువు రోజులలో పిల్లలెక్కువయిన కొద్ది సంసారంలో సుఖశాంతులు తగ్గిపోతాయని, ఆర్థికంగ అనేక ఇబ్బందుల నెదుర్కోవలసివస్తుందని ఆలోచించాను, కాని భగవంతుడు ఇంత నిర్దయుడని, ఇంత అన్యాయం చేస్తాడని ఊహించనైనా లేదు. బాబంటె పంచప్రాణాలు అత్తగారు, మధు ఎలా కోలుకుంటారు. తల్లి ఒళ్ళోనుండిలేచి మధు పడుకున్న గదివైపు నడచింది.

* * *

మధు కిటికీ దగ్గర నిలబడి శూన్యము, అనంతము అయిన ఆకాశం వైపు చూస్తున్నాడు. రమను చూసి

(తరువాయి 26వ పేజీలో)

# కొత్తల్లుడు - గొంతెమ్మ కోరికె

రచన: శ్రీమతి పోతూరి కనకదుర్గ

"ఇదుగో, ఏమేవ్,... పెద్దల్లుడు, చిన్నల్లుడు, ఉత్తరాలు రాశారే!"...అన్నారు, అప్పుడే టపా అందుకున్న జగన్నాథంగారు.

ఆదరాబాదరా వంటగదిలోనుండి వచ్చింది అన్నపూర్ణమ్మ.

'ఏమని వ్రాశారు? పండక్కి వస్తున్నారా?' సంబరంగా అడిగింది.

ఆవిడ సంబరం చూచిన జగన్నాథంగార్కి చిర్రెత్తుకొచ్చింది. అయినా సంబాళించుకుని!

'పెద్దల్లుడుకి సెలవులేదుట (బతికించాడు) రానని రాశాడు. రెండవ అల్లుడు మన మాటను మన్నించి ఆ రోజుకయినా (చంపేశాడు) తప్పకుండా వస్తానని రాశేడు.

'ఇహపోతే మన మూడో అమ్మాయి సరళ, అల్లుడు. రాంప్రసాద్, నూతన దంపతులుకదా! వారిని స్వయంగా తీసుకునిరావాలి వాళ్ళు వస్తేనే కదండీ మన యిల్లు కళకళ లాడేది'

'అవునవును, మన యిల్లు కళకళలాడుతుంది, నా వళ్లు ఫెళ ఫెళ మంటుంది.'

'ఛ ..ఛ ..ఆవేం మాటలండీ!' నొచ్చుకుంది.

'లేకపోతే మరేమిటీ అంట, అల్లుళ్ళు జలగల్లా పీక్కుతింటుంటే మరెలాటంటాను.' అని మరోమాటకు అవకాశ మివ్వకుండా అక్కడనుండి వెళ్ళిపోయారు.

అన్నపూర్ణమ్మ ఉస్సురంటూ లోనికి పోయింది.

పాపం ఆయన అన్నమాటా నిజమేమరి; పదిమంది సంతానం (కుటుంబనియంత్రణ సంఘాన్ని ఉద్ధరించలేదు కాబోలు) అందులో ఎనమండుగురు ఆడ పిల్లలు, ఇద్దరు మగ పిల్లలు, ఆయన సంపాదనచాలదు. స్టేటు గవర్నమెంటులో యు.డి.సి, ఉద్యోగం. ఇంక ఆయన సర్వీసు కూడా ఎక్కువకాలం లేదు. అదే చింత ఆయనలో ఎక్కువయింది. పిల్లల భవిష్యత్తుని గురించి ఆలోచనలు తప్పని సరిగా వెంటాడుతూనే ఉంటాయి.

'న్యాయం గురించి నువ్వేందోయ్ వానికి గుర్తుచేసేది, మా బాగా తెలుసు మాకా సంగతి' అన్నాడు ఈశ్వరయ్య కొడుకును మాటాడనీయకుండానే.

ప్రకాశం బెదరి పోలేదు 'ఆడబిడ్డకు మీరే తండ్రైతే తెలిసేది'

'అభిమానం ఉన్నవాడికి ఆడదైతేనేం మగవాడైతేనేం ఉన్నరివాజులు చేసి తీరేవాన్నే.'

మళ్ళీ ప్రకాశం పెళ్ళి కొడుకు వైపు తిరిగాడు కాని లాభంలేదు. 'వొరేయ్ నువ్వే నా పరిస్థితుల్లో ఉంటే ఇంతకన్నా యేంచేసేవాడివిరా' అంటున్నాడు స్నేహితుని నోరు మూయించాలని.

'యెవరడ్డమైనా తప్పక పెళ్ళి చేసుకునేవాన్నే' అన్నాడు ప్రకాశం గంభీరంగా.

'ఇప్పుడు మాత్రం యేం మునిగి పోయింది ఆ పిల్లను నువ్వేకట్టుకోరాదూ!' అన్నాడు ఈశ్వరయ్య. ఆయన మాటలకు అక్కడి వారంతా ముక్కు మీద వేలేసుకున్నారు.

ప్రకాశం స్థబ్దుడై పోయాడు పెళ్ళి చేసుకునేందుకు భయపడికాదు ఈశ్వరయ్య లాంటి వాడు అంత మాట అన్నందుకు.

'నేను అనాల్సిన మాట మీరే అన్నారు' తప్పకుండా చేసుకుంటాను. ఆ పిల్లనే పెళ్ళి చేసుకుని మీ అట కట్టిస్తాను.

ఈసారి అతిథులు మరింత ఆశ్చర్యానికి గురయ్యారు. కొందరు ముక్కుపై వేలేసుకున్నారు. మరి కొందరి హాహా కారాలింకా వినపిస్తూనే ఉన్నాయి. అందరికన్నా పెళ్ళి పిల్ల తండ్రి అత్యాశ్చర్యంలో మునిగిఉన్నాడు. ఆయన మొగంలో ఈశ్వరయ్య కాదన్నప్పటి దీనత్వంస్థానే ఇపుడు కోపం తావు చేసుకుంటుంది. పీటలమీద నుండి లేచిన పెళ్ళి కొడుకు బలహీనతకన్నా ఈశ్వరయ్య యీసడింపుకన్నా, ఉదార బుద్ధితో తన హృదయ వైశాల్యాన్ని రుజువు చేసుకోడానికి ముందుకు వచ్చిన ప్రకాశం మంచితనం ఆయనకు కంఠగింపుగా తోచింది. పీటల మీది పెళ్ళిని కాలదన్నినపుడు, తండ్రీ కొడుకులపై కనబరచిన ఏవగింపు, నిస్వార్థంగా ఒక ఆదర్శంకోసం ముందుకు వచ్చిన ప్రకాశంపై కలిగింది.

'ఓ కులమూ తెలువదూ! గోత్రమూ తెలువదు! నా కూతుర్ని నలుగుట్లో పెళ్ళి చేసుకుంటానంటావ్రటా' అంటూ కస్సున లేచాడు. ఒక్క కులంముందూ గోత్రం ముందు అవమానాలు నిరభిమానాలు అన్నీ దిగదుడుపే ననుకున్నాడు. నలుగుట్లో తన్నూ తన అభిమానాన్ని, పరువూ ప్రతిష్టల్నీ కాలరాచిన ఈశ్వరయ్య పాదధూళినైనా కళ్ల కద్దుకోడానికి సిద్ధపడ్డవాడు, ప్రకాశం పిలుపును తలవంపుగా భావించకేం చేస్తాడు. ఆ తలవంపును పోగొట్టుకోటానికి, తన తీవ్రకులాభిమానాన్ని ప్రకటించుకోడానికి, ఆ తండ్రి తన కూతురు పెళ్ళి జరిగేట్టు చూడడానికి తన ఇల్లు కుదువ బెట్టుకోమని ఈశ్వరయనే అర్ధించి వెళ్ళాడుకాని ప్రకాశం వైపు మొగమెత్తికూడా చూడలేదు.

—శ్రీ వేముల ప్రభాకరుడు.

(22వ పేజీ తరువాయి)

ముఖం ప్రక్కకు తిప్పుకున్నాడు. నాముఖం చూడటానికికూడ అంత అసహ్యమేస్తుందా? లేదు రమా, నేను నా స్వార్థంకోసం ఆపరేషన్ చేయించుకోలేదండీ. మనకోసం, మన సంసారంకోసం, మన పిల్లల భవిష్యత్తుకోసం చేశానండి. కాని భగవంతుడు నా ఊహలను చెరిపేస్తాడని అనుకోలేదండి. నా ఆలోచనలు మన బాబుని, మనవంశాంకురాన్ని బలితీసుకుంటాడనుకోలేదు.

బాబు బదులు భగవంతుడు నన్ను తీసుకెళ్ళినాబాగుండేది అంటూ మధు కాళ్ళపైబడి బావురుమంది. రమా నీమీద నాకేం కోపంలేదు. బాబు మరణం నా హృదయాన్ని కోస్తుంది. అందుకే నే నెవ్వరితోను సరిగా మాట్లాడటంలేదు. నువ్వలాంటి మాటలనకు. నేనే కారణమని నువ్వనుకోకు. విధి లిఖితాన్ని ఎవరుమాత్రం ఒప్పించగలరు అంటూ రమను లేవదీసి హృదయానికి హత్తుకున్నాడు. మధు హృదయం పై వాలి కళ్లు మూసుకుంది రమ.